నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
శనివారం | 10 మే 2025
పేజీలు 8



# అంతా మా ఇష్టం..




- ఎప్పుడైనా వస్తాం ఎప్పుడైనా పోతాం,,,
- ఇష్టమైతే ఉండండి,, లేదంటే పొండి,,,,
- ఇష్టారాజ్యంగా సచివాలయ వ్యవస్థ,,,
- సమయపాలనకు దూరం,,,,
- తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న ప్రజలు,,,
- అధికారుల కోసం పడిగాపులు
- పట్టించుకోని ఉన్నతాధికారులు,,,




2లో

గ్రామ సచివాలయాలు, గత ప్రభుత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యాలయాలు ప్రస్తుతం ఎక్కడ చూసినా నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా కనబడుతున్నాయి. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థలో ఉండవలసిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఎప్పుడు వస్తారో ఎప్పుడు పోతారో కూడా తెలియదు పరిస్థితి ఏర్పడడం తో సచివాలయం ఉద్యోగులకు రెస్ట్ హౌస్ ల మారిపోయిందనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం

- పల్లె ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే - ప్రతి గ్రామం లో అభివృద్ధి ఫలాలు,,
- మౌలిక సదుపాయాలు అభివృద్ధికి కీలకం - పట్టణాలకు ధీటుగా గ్రామాల్లో అభివృద్ధి పరుగులు
- రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

**సిద్ధవటం ,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పల్లె ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట నియోజకవర్గ పరిధిలోని సిద్ధవటం మండలం పెద్దపల్లి గ్రామ పంచాయతీలోని భాకరాపేట లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిమెంట్ రోడ్లకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. చమర్తి రాక సందర్భంగా గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో పట్టణాలతో సమానంగా పల్లెల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందని, గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే ప్రజలు అన్ని విధాల అభివృద్ధి దిశగా నడుస్తారని, ప్రతి పల్లెకు కనీస అవసరాలు అయినా రోడ్లు, తాగునీరు, కరెంటు అందిస్తూ మౌలీక సదుపాయాలు కల్పిస్తున్నామని, రాష్ట్రంతోపాటు రాజంపేట నియోజకవర్గం కూడా అభివృద్ధి వైపు దూసుకెళ్తుందన్నారు. గ్రామ పంచాయతీలో ఉన్న ప్రతి పల్లె అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సిమెంట్ రోడ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఏఒక్క పల్లెకూడా మిగతా 2లో



## కొండ్లో రాచపల్లి బ్రిడ్జ్ కి మోక్షం ఎప్పుడు?

**చిట్వేలి, మేజర్ న్యూస్:** చిట్వేల్ మండలం మైలుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండ్లోరాచపల్లి బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల రూపాయలు మంజూరు కాగా టెండర్ వేసి అగ్రిమెంట్ చేసుకున్నటువంటి కాంట్రాక్టర్లు పనులు చేయనందువలన బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయింది. గతంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆ బ్రిడ్జ్ మంజూరు అయింది., ఈ బ్రిడ్జ్ నిర్మాణం జరిగితే పెనగలూరు మండలం తూర్పు భాగం నుండి కొండూరు, వెలకచర్ల, నాయుడువారిపల్లి, మూగవారిపల్లి, కట్టావారిపల్లి, ఈడిగపల్లి, పత్తిగుంటవారిపల్లి జంక్షన్, పోల్లోపల్లి, దేవమాచుపల్లి, మైలుపల్లి మీదుగా చిట్వేలి-రాపూర్ మిగతా 3లో





## ఆపరేషన్ సింధూర్ భారతీయులకు గర్వకారణం

**- భారతసైన్యం దెబ్బకు తోకముడిచిన ఉగ్రవాదులు**

**- చిప్పిలిలో పెద్దఎత్తున విజయోత్సవ సంబరాలు**

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఆపరేషన్ సింధూర్ భారతీయులకు గర్వకారణమని,భారత సైన్యం దెబ్బకు ఉగ్రవాదులు తోక ముడిచారని చిప్పిలిలో గురువారం రాత్రి త్రివర్ణ పతాకాలు చేతబూని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.ముందుగా మాజీ సైనికులు మల్లికార్జున రెడ్డి,శివారెడ్డిలకు పసుపులేటి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెహల్గాంలో అమాయకులైన భారతీయులను ఉగ్రవాదులు హతమార్చారని,దీంతో దేశప్రజలు ఆగ్రహంతో ఊగిపోయారు.అందుకు ప్రతీకారంగా కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ చేపట్టి ఉగ్రవాదులను ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది.ఈ ఆపరేషన్ ద్వారా భారత సైన్యం ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది.దీంతో ఉగ్రవాదులు,పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అయ్యాయన్నారు.ఈ చర్యతో భారతీయులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు.సైనికులకు సంఘీభావంగా ప్రజలతో కలిసి తాము సంబరాలు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.మున్ముందు పాకిస్తాన్,ఉగ్రవాదులకు ఇండియన్ ఆర్మీ తడాఖా ఏంటో చూపిస్తామని వారు స్పష్టం చేశారు.

## భారతమాత ముద్దు బిడ్డకు జోహార్లు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలిమండలందేశ రక్షణలో శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం. అని బిజెపి జిల్లా నాయకులు వెంకట్ రెడ్డి తెలియజేశారు ఆయన మరణం తీవ్రంగా మనసును కదిలించి వేసిందని ఆయన కుటుంబానికి దేవుడు అన్నివేళలా అండగా ఉండాలని అలాగే ప్రతి ఒక్కరు కూడా ఈ భరతమాత ముద్దు బిడ్డకు నివాళులర్పించాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు . ఆ కుటుంబానికి సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు జోహార్లు... జోహార్లు... భారత మాత ముద్దుబిడ్డ అని అన్నారు

## అసంపూర్తిగా ఉన్న గృహాల నిర్మాణాలు వేగవంతం చేయండి

**-ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి.**

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె మండలంలో అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాల నిర్మాణపు పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి హౌసింగ్ ఏఈ సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శేషాద్రిని ఆదేశించారు. శుక్రవారం తంబళ్లపల్లె పంచాయతీ ఇట్నేని వారి పల్లి హౌసింగ్ లేఔట్ లో ఇండ్ల నిర్మాణపు పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న150 పక్కా గృహాలకు నిధులు విడుదల అయ్యాయని అందులో బీసీ, ఎస్సీలకు రూ 50వేలు, ఎస్టీలకు రూ75 వేలు కేటాయించడం జరిగిందన్నారు. పక్కా గృహాల లబ్ధిదారులు నిర్మాణాల పనులు వేగవంతం చేయడానికి మండలంలోని సంబంధిత ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు ఎదురయ్యే సమస్యలను గుర్తించి వారికి పరిష్కార మార్గాలకు హౌసింగ్ అధికారులు సహకరించేలా కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఆయన వెంట హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ కూటమి ప్రభుత్వం



(మొదటి పేజీ తరువాయి)అభివృద్ధి చెందలేదని, ఒక తట్టడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని ఆయన వైసీపీ పై ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రమంతా అభివృద్ధి బాటలో నడుస్తుందని, కూటమి అంటే అభివృద్ధి అని అభివృద్ధి అంటే కూటమి అని ప్రజలు నమ్ముతున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, సిద్ధవటం ఎస్ఐ మహమ్మద్ రఫీ, మండల క్లస్టర్ ఇంచార్జ్ దశరథ రామానాయుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ కార్యదర్శి కాడే శ్రీనివాసులు నాయుడు, గ్రామ సర్పంచ్ ప్రతినిధి, తుర్రా ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి, నాగం నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి చలమయ్య యాదవ్,



మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, నియోజకవర్గ మైనారిటీ నాయకులు డాక్టర్ వీరభద్రుడు, సాదక్ భాష, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, నిత్యపూజ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల సీనియర్ నాయకులు పుత్త బాబు, మండల బీసీ నాయకులు గాలి సుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణయాదవ్, సుబ్బరాయుడు యాదవ్, బొడ్డే వెంకటరమణ నాయుడు, రాసాల కదిరయ్య, వీరనాల రామచంద్ర, మహేశ్వర్ రెడ్డి, వెంకట్రామయ్య, గిరియం నరసింహులు, శివరామకృష్ణ, పుత్త విజయ్, హరి, మురళి, భాకరాపేట యూత్, కాడే రెడ్డయ్య నాయుడు, ఎర్రనాగు శ్రీనివాసులు నాయుడు, కాడే నరేంద్ర భూపతి నాయుడు, చల్లా పుల్లయ్య నాయుడు, చంద్రబాబు, భాస్కర్ నాయుడు, నరేష్ నాయుడు, చరణ్ తేజ్ నాయుడు, కలకడ శంకర్, కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## అంతా మా ఇష్టం,,,

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

ప్రతి గ్రామంలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రారంభిస్తే, ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో సచివాలయాలలో పనికంటే పెత్తనాలే ఎక్కువయ్యాయని విమర్శలు వస్తున్నాయి. అసలు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదని, అసలు ఏ అధికారి ఎక్కడ ఉన్నారో సమాచారం కూడా ఉన్నదని, అసలు అధికారులు వస్తున్నారో లేదో కూడా అర్థం కావడం లేదని పలువురు వాపోతున్నారు. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థ ద్వారా చేపట్టే ప్రభుత్వ పథకాలు ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. ఉదయం 10 గంటలకు రావాల్సిన సచివాలయ అధికారులు ఎంచక్కా తీర్పు చూసుకొని ఆడుకుంటూ 11 గంటలకి 12 గంటలకు రావడం, జనాభా ఎక్కువ ఉంటే సర్వర్ పని చేయడం లేదు లేక ఇతర పనులు ఉన్నాయని వెళ్లిపోతుండడంతో ప్రజలు ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. గతంలో సచివాలయ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న అధికారులు ప్రభుత్వం మారడంతో పర్యవేక్షణ కరువైందనే విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం రేషన్ కు సంబంధించి ప్రభుత్వం విధివిధానాలు విడుదల చేయడంతో రేషన్ కార్డుల కోసం ప్రజలు సచివాలయ వద్దకు పరుగులు పెడుతున్నారు. ప్రజలు పరుగులు పెడుతున్న అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు సమయపాలన పాటించకుండా నచ్చిన సమయంలో వస్తూ నచ్చిన సమయంలో వెళ్తున్నారు. ఇదేమని అడిగితే ఇక ప్రజలకు సంబంధించిన పథకాలకు ఏదో ఒక వంక పెట్టి అప్లోడ్ కావడం లేదనే సాకు చెప్పి చుక్కలు చూపిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. శుక్రవారం రోజున అన్నమయ్య జిల్లాలో అనేక మండల లలో అనేక గ్రామ సచివాలయాలు 11 గంటలకు 12 గంటలకు తెరుచుకోవడం చూస్తుంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. మరి గతంలో లేని నిర్లక్ష్యం ఇప్పుడు ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు కానీ కనీసం ప్రభుత్వ పథకాలు అమలు చేసే సమయంలోనైనా ప్రజలకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండాలని పలువురు కోరుతున్నారు.

**ఇష్టారాజ్యం,, వితండవాదం**

ఎందుకు సమయపాలనకు రావడం లేదని ప్రజలు ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం వితండవాదాలు చేస్తూ ప్రజలపై కొందరు అధికారులు జులుం ప్రదర్శిస్తున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి సచివాలయాలలోనే నమోదు చేసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉండడంతో వారు ఎప్పుడు వచ్చినా వారి కోసం వేచి ఉండి పనులు చేయించుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే మాత్రం వారితో ఎలా పడితే అలా మాట్లాడుతూ అధికారులు జులుం ప్రదర్శిస్తూ వాడుతున్న ఒకే ఒక్క డైలాగ్ సర్వర్ డౌన్, మరి ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా తయారైన సచివాలయ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు గట్టి పర్యవేక్షణ తో సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**ఎప్పుడు వస్తారో తెలియదు,,**

సచివాలయ అధికారులు ఎప్పుడు వస్తారో తమకు తెలియదని, ఎప్పుడు వెళ్తారో కూడా తెలియదని అందుకే ఉదయం 9:30 నుండి సచివాలయాల వద్ద కాపు కాసుకుని ఉంటామని, లేకపోతే వచ్చి వేరే పని ఉందని వెళ్ళిపోతున్నారని పోలి సచివాలయ పరిధిలోని ఒక వృద్ధుడు వాపోయాడు. శుక్రవారం సచివాలయం వద్ద 10:30 దాటిన అధికారులు రాకపోవడంతో సచివాలయం గుమ్మం ముందే కూర్చుని వేచి ఉండడం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం స్పష్టమవుతుంది. అలాగే వీరబల్లి లో కూడా 11 గంటలైనా సచివాలయ తరఫున తెలుసుకోలేదంటే పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చు. అధికారులకు ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రస్తుతం రేషన్ కార్డుల కు సంబంధించి ప్రక్రియ కొనసాగుతుండడం అది కూడా కేవలం ఈ నెల ఆఖరి వరకే గడువు ఉండడంతో ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు సచివాలయాల వద్ద ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి : పట్టణ సీఐ పి.రాజ



**రాజంపేట, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, రాజంపేట సబ్ డివిజన్ ఐపీఎస్ సూచనల మేరకు రాజం పేట అర్బన్ సీఐ పి రాజా శుక్రవారం మాట్లాడుతూ రాజంపేట పట్టణ టూ వీలర్ వాహన దారులకు కొన్ని సూచనలు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు మోటార్ సైకిల్ వాహనదారులు ఖచ్చితంగా హేల్మేంట్ ధరించలవలెయును, అట్లుగాక మోటార్ సైకిల్ లను నడిపి ఏదైనా ప్రమాదం జరిగి చనిపోతే మీ కుటుంబాలకు చీకటి రోజులు ఏర్పడుతాయి. అని అలాగే ప్రతి ఒక్కరు హేల్మేంట్ ను దరించి మీ ప్రాణాలను కాపాడుకొని మీ కుటుంబానికి సపోర్ట్ గా ఉంటారని తెలియజేస్తున్నాము.



# రేషన్ కార్డులు అర్హులకు దక్కేనా...?

- పరపతి తో పక్కదారి పడుతున్న కార్డులు
- ఉద్యోగస్తుల ఇండ్ల కు తెల్ల కార్డులు.
- తెల్ల కార్డుకు అర్హత ఏమిటో అర్థం కాని పరిస్థితి.
- గత ప్రభుత్వం ఇష్టానుసారంగా కార్డుల పంపిణీ.
- ఈ ప్రభుత్వంలో నైనా పరిహాలకు కార్డులు దక్కేనా



**నందలూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్నటువంటి తెల్ల రేషన్ కార్డులు అర్హులకు దక్కేనా అను సందేహం వస్తుంది. దీని ప్రధాన కారణం గతంలో ప్రభుత్వం ప్రతి పథకానికి ఈ కార్డులను ఆధారంగా పెట్టడంతో పరపతి కలిగిన ప్రతి ఒక్కరూ కార్డులు పొందడంలో తమ పలుకుబడి ఉపయోగించుకొని సాధించుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులైన ఈ కార్డుల కోసం ఎంతో వ్యయాస ప్రయాసలు తో వారి పేరు పక్కన పెట్టి కుటుంబ పెద్దగా భార్యను కానీ తల్లిని కానీ చేర్చి కార్డు పొందడంలో విజయం సాధించాలనే చెప్పవచ్చు. దీనిని కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు విఫలమయ్యారని విమర్శలు భారీగా వచ్చాయి అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం గమ్నార్హం. దీనితో తెల్ల కార్డుకు అర్హత ఏమిటో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఉండిపోయారు. బిలో పావర్తి లైన్ (బి. పి. ఎల్) సర్వే చేసి అర్హత కలిగిన వారికి మాత్రమే తెల్ల రేషన్ కార్డులను పంపిణీ చేసే ప్రభుత్వం ఇప్పుడు యాదృచ్ఛికంగా ఎవరు అడిగినా వారి యొక్క అర్హతను పరిగణలోనికి తీసుకోకుండా ఇవ్వడం అందులోనూ నాయకుల పలుకుబడి కలిగిన వారికే మొదటి ప్రాధాన్యత కింద ఈ కార్డులను మంజూరు చేయడానికి అధికారులు తమ వంతు కృషి చేస్తారని సామాన్యుడు అంటున్నారు.. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు మంజూరు లో నాయకులదే హవా కొనసాగిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ప్రజల యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులను పరిశీలించి కార్డులను మంజూరు చేయాలని ప్రజల కోరుకుంటున్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో నైనా అర్హులైన వారికి కార్డులను మంజూరు చేయాలని కోరుకుంటున్నారు. ప్రభుత్వం మాత్రం కార్డులు మంజూరులో ఎటువంటి అవుతూ ఒక జరగకుండా చూసుకోవాలని పదేపదే చెబుతున్నప్పటికీ మండల స్థాయిలో అది జరగకపోవడం విశేషం. వేచి చూడాలి ఈ ప్రభుత్వంలోనైనా అర్హులైన వారికి రేషన్ కార్డులు పొందుతాయా.. లేదా...?

## ఉపాధి కూలీలకు రూ.600 వేతనం, 200 పని దినాలు కల్పించాలి

- ఆంధ్రప్రదేశ్ వ్య.కా.సం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు వేతనం ఇవ్వాలని,200 రోజుల పని దినాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (వ్య.కా.సం) రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు.కార్మికవర్గం,రైతాంగం,దేశావ్యాప్తంగా చేపట్టిన మే 20 సార్వత్రిక సమ్మెలో ఉపాధి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.శుక్రవారం మదనపల్లి మండలం,పోతపోలు,భూమాకవారిపల్లి, నేతాజీ కాలనీ తదితర పని ప్రదేశాల్లో పర్యటించి కూలీల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ పనులు తగ్గిపోతున్న నేపథ్యంలో రెక్కల కష్టమే ఆధారంగా జీవిస్తున్న కూలీలకు 100 రోజుల ఉపాధి పనులే దిక్కవుతున్నాయన్నారు.కూలీలందిరికి 100రోజులు పనులు చూపించాలంటే కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో 2.50 లక్షల కోట్లు కేటాయించాలి.కానీ,కేవలం 83 వేల కోట్లు (30శాతం) మాత్రమే కేటాయించిందని,రాష్ట్ర ప్రభుత్వం వచ్చే అరకొర నిధులు పక్కదారి పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.పనిచేసిన రెండు వారాల్లోపు వేతనాలు ఇవ్వాల్సి ఉన్నా,13 వారాలుగా వేతనాలు ఇవ్వడం లేదని,రోజువారి కూలి డబ్బులతో పూటగడిచే కూలీలకు 100 రోజులైనా వేతనాలు ఇవ్వకుంటే ఎలా బతుకాలనీ ప్రశ్నించారు.ఎం.పీలు,ఎమ్మెల్యేలు తమ జీతాలు నెలకు 50 వేలకుపైగా పెంచుకున్నారు.కానీ ఉపాధి కూలీలకు మాత్రం కేవలం ఏడు రూపాయలు పెంచారన్నారు.పని ప్రదేశంలో కనీస వసతుల ఊసే లేదని,పనిముట్లు ఎనిమిదేళ్లుగా ఇవ్వకపోతే పనులు ఎలా చెయ్యాలన్నారు.గ్రామీణ ప్రజల కొనుగోలు శక్తి పెరగాలంటే ఉపాధి పనులు 200 రోజులు పెంచాలని,ప్రస్తుత ధరలకు 600 రూపాయలు వేతనం ఇస్తేనే జీవించగలరని ఆర్థికవేత్తలతోపాటు సుప్రీంకోర్టు సైతం చెప్పిందని, వీటిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఖాతరు చేయడం లేదని అన్నారు.మే 20న కార్మికులు తమ చట్టాలు,పనిభద్రత కోసం దేశవ్యాప్త సమ్మె చేస్తున్నారని,పంటలకు గిట్టుబాటు ధరలు చట్టం కోసం రైతులు గ్రామీణ హర్తాల్ చేస్తున్నారని,ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం కూలీలు మే 20న ఉపాధి పనులు బంద్ చెయ్యాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

## చారిత్రాత్మక బీటీ కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తాం

- కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు చర్యలు చేపడతాం
- ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని చారిత్రాత్మక బీటీ కళాశాలకు వైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.శుక్రవారం ఆయన బిటీ కళాశాలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యాచరణపై ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలక ఘట్టమైన హెూంరూల్ ఉద్యమం ఇక్కడే పురుడు పోసుకుందన్నారు.మాజీ రాష్ట్రమతులు,మాజీ ముఖ్యమంత్రులు,దేశంలోని ప్రముఖులు ఇక్కడే చదువుకున్న చరిత్ర ఉందన్నారు.ఇంటర్మీడియట్ కోర్సులతోపాటు తొలగించిన పీజీ కోర్సులను పునరుద్ధరిస్తామన్నారు.అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని ప్రిన్సిపాల్ ఆనంద రెడ్డికి సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల దృష్టికి కళాశాల విషయాన్ని తీసుకెళ్లి అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూ 100 సంవత్సరాల చరిత్ర కలిగిన బిటీ కళాశాల మదనపల్లిలో ఉండడం ఈ ప్రాంత వాసులకు గర్వకారణమన్నారు.గతంలో కళాశాలలో సీటు లభించాలంటే ఎంతో కష్టంగా ఉండేదని,ప్రస్తుతం అడ్మిషన్లు పూర్తిస్థాయిలో జరగకపోవడం బాధాకరమన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా కళాశాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని ప్రశంసించారు.కళాశాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రబల్లి వెంకటరమణారెడ్డి,బీదం గురునాథ్ యాదవ్,బండి పవన్ కుమార్,జీవి నాయుడు,రామిశెట్టి రెడ్డి కేశవ తదితరులు పాల్గొన్నారు.







## కొండ్లో రాచపల్లి బ్రిడ్జ్‌కి మోక్షం ఎప్పుడు?

**(మొదటి పేజీ తరువాయి)**మార్గంలో ఉన్న బాకరాపురం కొత్తపల్లి వద్ద ప్రధాన రహదారికి కలుస్తుంది., దాదాపు పది కిలోమీటర్లు దూరం(డిస్టెన్స్) తగ్గుతుంది.ఈ బ్రిడ్జ్ నిర్మాణం వలన బాక్రాపురం నుండి కొండ్లోరాసపల్లి వరకు ఈ ఒక కిలోమీటర్లు దూరం(డిస్టెన్స్) కూడా తగ్గుతుంది. వీలైనంత తొందరగా ఈ బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేయాలని చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు.

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యకరం




**పెనగలూరు, మేజర్ న్యూస్:** పెనగలూరు మండలంలోని మండల సమాఖ్య కార్యాలయం నందు వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయ మరియు వెలుగు సిబ్బంది వ్యవసాయ రైతులతో కలిసి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది, ముందుగా మండల వ్యవసాయ శాఖ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి రైతుకి ప్రకృతి వ్యవసాయం గురించి గ్రామాలలో అవగాహన కల్పించి ప్రకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళ్లాలని తెలియజేశారు. అలాగే కొండూరు యూనిట్ ఇన్చార్జి శైలజ సార్వత్రిక సూత్రాలు గురించి మరియు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ గురించి వివరించారు. ఎంపీడీవో మాట్లాడుతూ రసాయన ఎరువులు పురుగుల మందులు వాడటం వలన అనేక రకాల వ్యాధుల బారిన పడుతున్నారని కావున ప్రతి ఒక్కరూ ఆరోగ్య కరమైన ఆహారాన్ని అందించాలంటే ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. వెలుగు ఏ.పి.ఎం నిరంజన్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసేలా ప్రతి గ్రామంలో సంఘంలో ఉన్న సభ్యులకు అవగాహన కల్పించాలని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో ప్రధాన పంటలలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చు అని పి.ఎం.డి.ఎస్ మోడల్ వేయడానికి కావలసిన సీడ్స్ కు వి.వో ద్వారా లోన్ సహకారం అందిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా మండలంలో ఉండే 14 రైతు భరోసా కేంద్రాలకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది 6 మందిని కేటాయించి అన్ని రైతు భరోసా కేంద్రాలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించాలని మండల వ్యవసాయ అధికారి సూచించడం జరిగింది. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు గ్రామ మరియు మండల సమాఖ్య సభ్యురాలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతు భరోసా కేంద్రాల సిబ్బంది అభ్యుదయ రైతులు పాల్గొనడం జరిగింది.

## చెయ్యేరు నదిపై ఘోర రోడ్డు ప్రమాదం




**నందలూరు మేజర్ న్యూస్:**రేణిగుంట కడప జాతీయ రహదారి లోని నందలూరు మండలం చెయ్యేరు నది పై నందలూరు నుండి రాజంపేటకు ద్విచక్ర వాహనంపై వెలుతుందంగా తిరుపతి నుండి కడప కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులను ఢీకొనడంతో భారీ గాయాలు అవినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే సంఘటన స్థలం లో ట్రాఫిక్ ను క్లియర్ చేసి 108 వాహనంలో క్షతగాత్రినీ రాజంపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియజేస్తామని వారు తెలిపారు.

# హార్సిలీ హిల్స్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు

– జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి



**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రముఖ హార్సిలీ హిల్స్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు వేగవంతంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. శుక్రవారం బి.కొత్తకోట మండలం హార్సిలీ హిల్స్ పర్యాటక కేంద్రాన్ని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సందర్శించారు. ఈ సందర్భంగా బెంగళూరు నుండి అక్కడికి విచ్చేసిన ఒబెరాయ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ అర్జున్ ఒబెరాయ్, ప్రెసిడెంట్ ఆర్.శంకర్ లతో కలిసి పర్యాటక అభివృద్ధిపై చర్చించారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీ హిల్స్ లో 20 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్లతో ఐదు నక్షత్రాల హోటల్ ను నిర్మించేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిన విషయం విదితమే. కొండపై ఐదు నక్షత్రాల హోటల్ నిర్మాణానికి స్థల కేటాయింపు, నిర్మాణ అవకాశాలు, సాధ్యాసాధ్యాలు తదితరాలను ఈ సందర్భంగా వారు చర్చించారు.అన్నమయ్య జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయుటకు ఎన్నో అవకాశాలు ఉన్నాయి. బి. కొత్తకోట మండలంలోని హార్స్లీ హిల్స్ కు పర్యాటకంలో ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఇక్కడి పర్యాటక అభివృద్ధిపై ముఖ్యమంత్రి కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రంగంలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఇక్కడ అన్ని రకాల వసతులు వారికి ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒబెరాయ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ తో కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం చూపుతున్న చొరవ, సహకారం పట్ల వారు సంతృప్తి వ్యక్తపరిచారు. ఒబెరాయ్ సంస్థ బోర్డు సమావేశంలో చర్చించి ఇక్కడ నిర్మాణాలు ప్రారంభించాలనే ఆలోచనను వారు వ్యక్తం చేశారు.

వివిఎస్ఆర్ విండ్ వేవ్ హోటల్ ను సీజ్ చేయాలని ఆదేశం : హార్స్లీ హిల్స్ కొండపై ఉన్న గాలిబండ వద్ద ఉదయం, సాయం సంధ్య సమయాలలో అత్యంత ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉంటుంది. హార్సిలీ హిల్స్ కు వచ్చే పర్యాటకులు అందరూ తప్పనిసరిగా గాలిబండ వద్దకు వెళ్ళి సహజసిద్ధమైన ప్రకృతి అందాలను, చక్కటి గాలిని ఆస్వాదిస్తూ అక్కడ ఎక్కువ సమయం గడుపుతుంటారు. అయితే గాలి బండకు పైభాగాన ఉన్న వివిఎస్ఆర్ విండ్ వేవ్ హోటల్ నుంచి వ్యర్థాలను, డ్రైనేజ్ నీరును బయటకు వదలడంతో అవి గాలిబండ సమీపంలో నిలుస్తున్నాయి. దీంతో అక్కడ పారిశుద్ధ్యం లోపించి దుర్వాసనతో పాటు అపరిశుభ్రత నెలకొని పర్యాటకులకు ఇబ్బందికరంగా మారింది. ఈ విషయంలో హోటల్ యాజమాన్యం తీరు మార్చు



కోకపోవడం వల్ల అనేక మంది నుంచి వచ్చిన ఫిర్యాదుల దృష్ట్యా వివిఎస్ఆర్ విండ్ వేవ్ హోటల్ ను సీజ్ చేసేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, తహసిల్దార్ లకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కొండపైన పారిశుద్ధ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మేఘస్వరూప్, జిల్లా టూరిజం అధికారి నాగభూషణం, సర్వే శాఖ ఏడి భరత్ కుమార్, తాహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీన్, పర్యాటక మేనేజర్ సాల్విన్ రెడ్డి, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు ప్రత్యేక పాఠశాలలో వరల్డ్ తలసేమియా డే

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల నందు శుక్రవారం వరల్డ్ తలసేమియా డేని జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెలుగు సంస్థ ఈసీ మెంబర్ సుజాత ప్రిన్సిపాల్ లీనా కుమారి హాజరయ్యారు.ముందుగా స్పెషల్ ఎడ్యుకేటర్ విజయ కుమారి మాట్లాడుతూ తలసేమియా వ్యాధి యొక్క లక్షణాలు,ముందు జాగ్రత్తలుగురించి వివరిస్తూ తలసేమియా అనేది వంశపారంపర్యంగా వచ్చే రక్త రుగ్మతని,దీనిలో శరీరం తగినంత హిమోగ్లోబిన్ ఉత్పత్తి చేయదని తెలిపారు. ఈ తలసేమియా వ్యాధి లక్షణాలను అనుసరించి, చికిత్స చేయాలని,శరీరంలో ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచడానికి 15 నుంచి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కిస్తారని,ఎముకల మూలుగలో ఉన్న కణాలను మార్పిడి చేసి వ్యాధిని నివారించవచ్చునని, దీనిని వైద్య పరిభాషలో బోన్‌మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ అంటారని, తలసీమియా వ్యాధి కుటుంబాలను జన్యుపరమైన పరీక్షలకు హాజరు కావటం అవసరమని,గర్భవతులు అవ్వాలనుకునేవారు తలసేమియా వ్యాధి సంబంధిత పరీక్షలకు హాజరు కావాలని కోరారు. భారతదేశంలో




ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలు తలసేమియా వ్యాధి గురించి చాల అవగాహనా సదస్సులు చేయిస్తున్నారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా తలసేమియా గురించి అవగాహన పెంచడమే ఈ రోజు యొక్క విశిష్టత గురించి ఎంతో చక్కగా తెలిపారు. చివరిగా వెలుగు సిబ్బంది చిన్నారులకు పండ్లు,స్వీట్లను పంచిపెట్టారు. కార్యక్రమంలో వెలుగు ప్రత్యేకపాఠశాలవార్డెన్‌స్వీటీ, స్పెషల్‌ఎడ్యుకేటర్స్,చిన్నారులు పాల్గొన్నారు.

## సిఎన్ఆర్ కళాశాలలో ఆల్ డిజి టెక్నో కంపెనీ బెంగళూరు వారి క్యాంపస్ డ్రైవ్

– క్యాంపస్ డ్రైవ్‌లో 10 మంది ఎంపిక




**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరులోని సిఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో బెంగళూరుకు చెందిన ఆల్ డిజి టెక్నో కంపెనీ వారు శుక్రవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 2 దశలలో నిర్వహించిన ఇంటర్వ్యూలలో 10 మంది ఎంపికైనట్లుసిఎన్‌ఆర్‌కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకుహెచ్‌ఆర్‌మేనేజర్ బాబా ఫక్రుద్దీన్ ఉత్తర్వులుఅందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు రెండు లక్షల వార్షిక వేతనం అందుతుంది. ఈకార్యక్రమంలో సిఎన్ఆర్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్‌లావణ్య,అధ్యాపకులుపాల్గొని ఉద్యోగాలకు ఎన్నికైన అభ్యర్థులను అభినందించారు.

## ఈనెల 12న హరిహరాదుల తిరుణాల



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** అతి పురాతనమైన దేవాలయాల్లో ఒకటైన వీరబల్లి హరిహరాదుల దేవస్థానంలో ఈనెల 12న సోమవారం ఘనంగా జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిరుణాల మహోత్సవ పాంప్లెట్ ను విడుదల చేశారు. ఈ తిరుణాల మహోత్సవాలలో భాగంగా ఈ నెల 11న ఆదివారం సాయంత్రం 6 గంటలకు గణపతి పూజ, అంకురార్పణ, కలశపూజ, హోమాలు జరుగుతాయని అలాగే 12వ తేదీ ఉదయం 5 గంటల 40 నిమిషాలకు సుప్రభాత సేవ, 6 గంటలకు గణపతిపూజ, దేవతామూర్తులకు అభిషేకములు, అర్చనలు 8.30 గంటలకు ధ్వజారోహణం, 9 గంటలకు గణపతి హోమం, రుద్రాభి హోమం, శ్రీ లక్ష్మీ నారాయణ హోమం, మాన్యుసూక్త హోమం, సుదర్శన హోమం, శాంతి హోమం, పూర్ణాహుతి, కలిసొద్వాస న జరుగును. ఉదయం 11 గంటలకు శ్రీ శివపార్వతుల మరియు శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్ల కల్యాణోత్సవం, మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు అన్నప్రసాద వితరణ, రాత్రి 8 గంటల నుండి శ్రీ హరి హరాదుల రథోత్సవం అలాగే ఉమా మహేశ్వరి ఈవెంట్స్ ఒంగోలు వారిచే బృందావనం శివపార్వతుల కళ్యాణం మొదలగు ప్రదర్శనలతో ఘనంగా జాతర నిర్వహించబడునని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి ప్రజలు విషయంగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు తెలియజేశారు.



## గర్భిణీలకు ప్రత్యేక వైద్య పరీక్షలు

**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** వీరబల్లి మండలంలోని గర్భిణీ స్త్రీలకు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక చికిత్సలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం డాక్టర్ మనీషా ఆధ్వర్యంలో ప్రత్యేక సికిత్సలతో పాటు వైద్య పరీక్షలు కూడా నిర్వహించారు. వారికి ఆరోగ్యం పట్ల సూచనలు సలహాలు ఇవ్వడమే కాకుండా వారికి వైద్య పరీక్షలు నిర్వహించి కావాల్సిన మందులు, మాత్రలు పంపిణీ చేశారు. అనంతరం మండల ఎంపీపీగాలివీటిరాజేంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు భోజనం వసతులు కల్పించారు. ఆయనవారికి స్వయంగా వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూమహిళలుముఖ్యంగా ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యమే మహా భాగ్యమని తెలిపారు. ఆస్తులు పోయినా, డబ్బులు పోయినా తిరిగి సంపాదించ వచ్చునని, కానీ ఆరోగ్యం పోతే తిరిగే సంపాదించుకోలేమని చెప్పారు. గర్భిణీ స్త్రీలు బాలింతలు ప్రతినెల వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకొని కావలసిన మాత్రలు. మందులు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి ఖర్చు తగ్గించుకోవాలి



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేసి నికరాదాయం పెరిగే విధంగా పంటలు సాగు చేసుకోవాలని రాజంపేట మండల వ్యవసాయ అధికారిని రాజకుమారి పేర్కొన్నారు. శుక్రవారం రాజంపేట మండల మహిళా శ్రీ శక్తి భవన్లో మండల కన్వర్జేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్, రాజంపేట డివిజన్ సెర్ప్ ఏసి వేణుమాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజకుమారి మాట్లాడుతూ ఏక పంట విధానం కాకుండా పలు పంటల సాగును అవలంబించి సాగు చేసే ప్రధాన పంటకు అయ్యే ఖర్చును అంతర పంటల ద్వారా తీసుకునే స్థాయికి ప్రతి రైతు ఎదగాలని దానికి కావాల్సిన సమాచారం ఆర్ఎస్కే ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రతి రైతుకు వివరించాలని ఆమె తెలియజేశారు. తదనంతరం ఏపిఎంమాట్లాడుతూ కేఏపి చేస్తున్నప్పుడు ప్రతి మహిళను కిచెన్ గార్డెన్ చేయడానికి ముందుకు వచ్చే విధంగా బీసీ లీడర్లు వివో ఏలు సహకారం అందించాలన్నారు. తదనంతరం ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు సప్త సూత్రాలుగురించి 365 రోజులు భూమిని కప్పి ఉంచడం వాటి వల్ల లాభాలు గురించి పిఎండిఎస్ గురించి వాటి వల్ల ప్రయోజనాల గురించి ఘన ద్రవ జీవామృతం గురించి ముఖ్యంగా పిడిఎంఎస్ విధానం గురించి ఎంపీ సిద్దయ్య వివరిం చారు. ప్రకృతి వ్యవసాయ రైతులు పోలి వెంకటసుబ్బమ్మ, ఊటుకూరు వెంకటసుబ్బమ్మలను ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం పీఎండీఎస్ కిడ్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిమండలఏపీలో ఏపీ సీఎం ఎఫ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో వేసవి శిక్షణ శిబిరం

**– అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యార్థులకు తరగతులు – గ్రంథాలయ అధికారిని ఆర్.వసంతకుమారి వెల్లడి**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మదనపల్లి ప్రధాన శాఖ గ్రంధాలయం వేసవి శిక్షణ శిబిరం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుగుతున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి పేర్కొన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసిందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే పలుఅంశాలపై తరగతులు నిర్వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా మదన్మానవతావిలువలు,మాథ్స్,రెడ్డెప్ప స్పోకెన్ ఇంగ్లీష్ సబ్జెక్టులందు మెళుకువలు నేర్పించారు.అదేవిధంగా ఫోర్డ్ సంస్థ నుండి నరసింహులు,జలజలు ఈవ్ టీజింగ్,తల్లిదండ్రులను గౌరవించడంపై పాటలు రూపంలో అవగాహన కల్పించారన్నారు.ఇది విద్యార్థులను ఎంతగానోఆకట్టుకుంది.ఇలాప్రతిరోజు వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.కావున విద్యార్థిని,విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## 11అయినా తెరుచుకొని గ్రామ సచివాలయాలు

**– తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు – జాడ లేనిపై అధికారుల పర్యవేక్షణ – దొందు దొందే అన్న చందంగా ఉద్యోగుల తీరు**




**వీరబల్లి, మేజర్న్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో అన్ని సేవలను ఉంచడం జరిగింది. కానీ సచివాలయ సిబ్బంది కూడా దొందు దొందే అన్నట్లుగా సమయపాలన పాటించకుండా ఉండడం ప్రజల కష్టాలను మరింత కష్టాలకు గురి చేసిందని వీరబల్లి గ్రామ ప్రజలు వాపోతున్నారు. మామూలుగా మండల తాహసిల్దార్ కార్యాలయం ఉద్యోగస్తులు సమయపాలన పాటించకుండా ఉదయం 11, 12 గంటలకు రావడం తిరిగి మూడు గంటలకు వెళ్లడంతో ప్రజల సమస్యలు అటకెక్కాయి. ఈ నేపథ్యంలో గ్రామ సచివాలయాలు అయినా సరైన సమయంలో తెరుచుకున్నట్లయితే ప్రజలకు కావలసిన అవసరాలు తీరుతాయని ప్రజలు కోరుకుంటున్నారు. కాగా మండల కేంద్రంలోని వీరబల్లి గ్రామ సచివాలయం శుక్రవారం ఉదయం 10:40 గంటలు కావస్తున్న ఇంకా తెరుచుకోకపోవడంతో వివిధ పనుల మీద వచ్చిన ప్రజలు చేసేదిలేక వేను తిరగాల్సి వచ్చింది. సచివాలయఉద్యోగస్తులు కూడా తాహసిల్దార్ కార్యాలయ ఉద్యోగస్తుల మాదిరే దొందు దొందే అన్నట్లుగా తయారైందని ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా మండల పై అధికారులు స్పందించి సమయపాలన పాటించిన ఉద్యోగస్తులపై తగు చర్యలు తీసుకొని ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుతున్నారు

## మిట్స్ కళాశాలలో సినీ క్రాఫ్ట్-2కె25 కార్యక్రమం

**– విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు**



**కురబలకోట,మేజర్న్యూస్ :** మదనపల్లి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు ఫిలిం మేకర్స్ క్లబ్ వారు స్టూడెంట్స్ ఆక్టివిటీ సెంటర్ (ఎస్ఏసీ) వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సినీ క్రాఫ్ట్-2కె25 కార్యక్రమంపై పోటీలను నిర్వహిం చారు. ఇందులో భాగంగా ఫోటోగ్రఫీ,రీల్స్,స్క్రిప్ట్ రైటింగ్ మరియు యాక్టింగ్ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తీసిన ఫోటోలను,రీల్స్,షార్ట్ ఫిలిమ్స్ ను ఇందులో ప్రదర్శించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ కళాశాలలోని ఫిలిం మేకర్స్ క్లబ్ వారు విద్యార్థులలో ఫోటోగ్రఫీ, వీడియోలపై గల నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి అవకాశమని,ఇది కల్పించిన క్లబ్ వారిని అభినందనలు తెలియజేశారు.ఎన్నో అందమైన అంశాలను మనం కెమెరాలో బంధించడానికి ఒక మంచి అవకాశమే ఫోటోగ్రఫీ అని అన్నారు.వీడియో ద్వారా మరియు ఫోటో కెమెరా ద్వారా మనకు ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో విషయాలను మన ముందుకు తీసుకురాగలుగుతున్నామంటే టెక్నాలజీ ఎంతో అభివృద్ధి చెందిందో చెప్పగలం.సోషల్ మీడియా లైన ఫేస్ బుక్,ఇంస్టాగ్రామ్,ట్విట్టర్ యూట్యూబుల ద్వారా ఎంతో మంది ప్రపంచాన్ని మన ముందుకు తీసుకురాగలుగుతున్నార న్నారు.ఈ పోటీలలో ప్రతిభ కనపరిచి గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల తో పాటు ప్రశంసాపత్రాలను ప్రిన్సిపాల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సాక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత,ఫిలిం మేకర్స్ క్లబ్ కోఆర్డినేటర్ రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు శాఖ-వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం

**– ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున రాజు**



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని వ్యవసాయ శాఖ, వెలుగు శాఖ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై మండల స్థాయి సమన్వయ సమావేశంనిర్వహించారు.ఈ కార్యక్ర మానికి మండల వ్యవసాయ అధికారి సుధాకర్, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ మల్లికార్జున రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పకృతి వ్యవసాయం చేయడం ద్వారా రైతులు రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగం తగ్గించి రైతులకు ఖర్చు తగ్గడమే కాక పర్యావరణం కాపాడుతూ అధిక దిగుబడులను పొందవచ్చునని తెలిపారు. వ్యవసాయఅనుబంధశాఖల,వెలుగు సిబ్బంది పకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పనిచేసి రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు ముగ్గు చూపేలా ప్రయత్నించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం లో సార్వత్రిక సూత్రాలు మహిళాసంఘాలుఆచరించవలసిన సూత్రాలు ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళికపై హాజరైన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఏపిఎంవసుంధర,వ్యవసాయ, ఉద్యానశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మండల పరిధిలోని వివోల అధ్యక్షులు సిసిలుయానిమేటర్స్తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట గ్రామ సచివాలయాన్ని సందర్శించిన డివిజనల్ పంచాయతీ అధికారి భాస్కర్



**ఒంటిమిట్ట, మేజర్న్యూస్ :** మండల కేంద్రమైన ఒంటిమిట్ట గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఒరిజినల్ పంచాయతీ అధికారి భాస్కర్ ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం ఆయనపారిశుధ్యంపై అవగాహన కల్పించుటకు. ఏకశిలా నగరం అయినటువంటి శ్రీ కోదండరామ స్వామి సన్నిధిలో. పరిసరాలు శుభ్రంగా ఉండాలని. పారిశుధ్యంపై అవగాహన కలిగించడం జరిగినది. అదేవిధంగా స్వర్ణ గ్రామపంచా యతీ. పోర్టల్ నందు. ఇంటి పనులకు ఆధార్ అప్డేషన్. వెంటనే చేయవలసినదిగా పంచాయతీ కార్యదర్శి సుధాకర్కి సూచనలు సలహాలు జారీ చేసినారు.

## బి.కొత్తకోట నగర పంచాయతీ మేనేజరుగా టి.రాము బాధ్యతలు

**– శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ జి.వి.పల్లవి**



**బి కొత్తకోట,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లెనియోజకవర్గం,బి.కొత్తకోట నగర పంచా యతీ మేనేజరుగా టి.రాము శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కమిషనర్ జీవి పల్లవిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నగర పంచాయతీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు.కమిషనర్,ఇతర సిబ్బందితో కలిసి సమన్వయంతో పని చేస్తానని ఆయన వెల్లడించారు.నూతన మేనేజరుకు నగర పంచాయతీ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శనివారం
10 మే 2025

# శ్రీ శ్రీ అంకాలమ్మ దేవత తిరణాల మహోత్సవం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలోని పాత బజార్ నందు వెలసి ఉన్న శ్రీ శ్రీ అంకాలమ్మ దేవత తిరుణాల మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రైల్వేకోడూరు ఉప సర్పంచ్ తోట శివ సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ మే శుక్రవారంనుండి13వరకుతిరణాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న జల్దికి పోవుట 11న పరుశు రామ జయంతి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తామని, రక్త కపిలి, 13న పూల కపిలి, సాయంత్రం పొంగు బాలు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కావున భక్తులందరూ పై పూజా కార్యక్ర మాలలో పాల్గొని అమ్మ వారితీర్థప్రసాదాలుస్వీకరించి అమ్మవారి కృప కుపాత్రులుకాగలరనిఆయన తెలియజేశారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుడు మురళి నాయక్

## మండల టిడిపి సీనియర్ నాయకుడు దాటి గుట్ల శ్రీధర్ రెడ్డి



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** యుద్ధభూమిలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళి నాయక్ అని వీరబల్లి మండల తెలుగుదేశం సీనియర్ నాయకులు తాటి గుట్ల శ్రీధర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం కోసం వీరమరణం పొంది ప్రాణాలర్పించిన మన తెలుగు వీర జవాన్ మురళి నాయక్ కు యావత్ భారతదేశం అందరూ ఘనంగా నివాళులు అర్పించాలని తెలిపారు. ఆయన మరణంవార్తవినగానే తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యానన్నారు, వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నా,మురళి నాయక్ కుటుంబానికి టీడీపీ పార్టీ తరపున ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలియజేస్తుంది, దేశ రక్షణక కోసం అసువులు బాసిన మురళి నాయక్ కుటుంబానికి,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాసటగా నిలుస్తాయని తెలిపారు.

# ఆధార్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆధార్ సేవలను ప్రజలందరూసద్వినియోగంచేసుకోవాలని పంచాయతీకార్యదర్శినాగసుబ్బారెడ్డి తెలియచేశారు. ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరం లో గత కొద్ది రోజుల నుండి ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ సచివాలయంలో ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సెంటర్ నందు రోజుకి 28 మందికి ఆధార్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుందనిఈఅవకాశాన్నిప్రజలందరూ చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.



# నేడు విద్యుత్‌కి అంతరాయం

**రాజంపేట, మేజర్ న్యూస్ :** నేడు220 కే వీ బ్రాహ్మణ పల్లి సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు చేస్తున్నందున రాజంపేట, పుల్లంపేట, నందలూరు టౌన్ మరియు 33/11 కేవీ సబ్ స్టేషన్ తాళ్లపాక, బ్రాహ్మణపల్లి, ఆకెపాడు, హెచ్ఎర్లోపల్లి, కట్ట కింద పల్లి, బ్రాహ్మణపల్లి, తాళ్లపాక, రెడ్డిపల్లి, దలవాయిపల్లి, పి వి జి పల్లి, కొండపల్లి, మందరం పల్లి, ఎన్టిపల్లి చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలు మరియు పరిసర గ్రామీన ప్రాంతాలలో 'విద్యుత్ సరఫరా' ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిలిపి వేయబడును. కనుక వినియోగ దారులు విద్యుత్ సంస్థకు సహకరించ వలసినదిగా డి ఈ ఈ సురేంద్ర నాథ్ వినియోగదారులను కోరారు.

# నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచన - వైద్యసేవలపై రోగుల అభిప్రాయాలు సేకరణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ సర్వజన బోధన ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు.శుక్రవారం జిల్లా ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు.అలాగే రోగులకు అందుతున్న వైద్య సేవలపై పలువురు అభిప్రాయాలు సేకరించారు. అలాగే ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,ఇతర విభాగాల సిబ్బంది పనితీరువైన ఆరా తీశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్తిస్థాయిలో పేదలకు మెరుగైన వైద్యం అందించే బాధ్యత ప్రభుత్వానిదేనని ప్రకటించారు.పిపిపి మోడల్ లో ప్రభుత్వ సర్వజన బోధనసుపత్రిని అప్పగించి ఆలోచన ప్రభుత్వం చేస్తుందని,ఈ అభిప్రాయాన్ని విరమించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని విన్నవించడం జరిగిందని తెలిపారు.పిపిపి పద్ధతిలో ప్రభుత్వ ఆసుపత్రిని అప్పగిస్తే పేదలకు వైద్యం భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.మదనపల్లె డివిజనులో చాలా మంది పేదప్రజలు ఉన్నారని గుర్తు చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించడానికి ముందు ఉంటామని స్పష్టం చేశారు.మరింత బాధ్యతగా వైద్య సేవలు అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.తమ పర్యటనలో భాగంగా స్కానింగ్,ఎక్రే,ల్యాబ్ విభాగాల పనితీరును క్షుణ్ణంగా పరిశీలించామని,నర్సింగ్ సిబ్బంది సేవలు మెరుగ్గా ఉన్నాయన్నారు. ఆసుపత్రికి ప్రతి మూడు నెలలకు 30 లక్షల రూపాయల మందులు అందుతున్నాయని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య,నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,బెల్లె రెడ్డి ప్రసాద్,బీదం గురునాథ్ యాదవ్,మహమ్మద్ ఖాన్,విజయభారతి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సేతు,నాగమణి,బోనాసి జాన్ బాబు,ఇంతియాజ్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కలిచెర్ల మౌలాకా పహాడ్ ఉరుస్ గంధం మహోత్సవం

## - కడప పెద్ద దర్గా పీఠాధిపతి ఆశీస్సులు అందుకున్న నిస్సార్ అహమ్మద్



**పెద్దమండ్యం,మేజర్‌న్యూస్ :** ఉగ్రమూకలపై భారత సైన్యం చేస్తున్న దాడులలో విజయం సాధించాలని,సైన్యానికి తగినంత బలం ఆత్మస్థైర్యం అల్లాహ్ ఆశీస్సులు వుండాలని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ కోరుకున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గం,పెద్దమండ్యం మండలం,కలిచర్ల మౌలాకా పహాడ్ ఉరుస్ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.గురువారం రాత్రి మౌలాకా పహాడ్ ఉరుస్ గంధం మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.ఇందులో భాగంగా కడప పెద్దదర్గా పీఠాధిపతి సయ్యద్ ఆరిపుల్ల సాహెబ్ హుస్సేనీ ఆశీస్సులు మదనపల్లె వైసిపి ఇన్‌చార్జ్ నిస్సార్ అహమ్మద్ పొందారు.నిస్సార్ అహమ్మద్ కలిచర్ల మౌలాకాపహాడ్ ఉరుస్,గంధం మహోత్సవానికి హాజరై ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు.ఉగ్రవాదంపై భారత త్రివిధ దళాలు చేస్తున్న పోరులో విజయం సాధించాలని (దువ్వ) ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఛాదర్ సమర్పించి,చదివింపులు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కలిచర్ల దర్గా ఎంతో చారిత్రక మైందని పేర్కొన్నారు.ఉగ్రవాదంపై భారత ప్రభుత్వం చేస్తున్న పోరులో విజయం సాధించాలని కోరుకోవడం జరిగిందన్నారు.ప్రపంచ అభివృద్ధికి వినాశకరిగా మారిన ఉగ్రవాదం అంతం కావాలని,వారికి మద్దతు ఇచ్చేవారు ఎవరైనా ఓటమి ఎదుర్కోక తప్పదన్నారు.దేశ ప్రజలంతా సైన్యానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.దేశప్రజల శాంతి,సౌభ్రాతృత్వానికి రక్షణగా ఉన్న త్రివిధ దళాలకు ఎలాంటి నష్టం వాటిల్లికుండా ఉగ్రపోరులో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.నిస్సార్ అహమ్మద్ తోపాటు గుర్రంకొండ మాజీ సర్పంచ్ జమీర్,రిటైర్డ్ ఎస్.ఈ షరీఫ్, చిన్నమండ్యం ఎజాజ్,చిన్నమండ్యం సర్పంచ్ నజీర్,ప్యారుసాబ్, యూనస్,ఖీజ్రీ,ఫయాజ్,సాదిక్,యాసిన్, అబ్దుల్లా, నరసింహులు, మహేష్,ఇస్మాయిల్,ఖాదర్ బాషా వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** మండల స్థాయి కన్వర్జేన్స్ మీటింగ్ ఎంఏఓ శ్రీకర్ ఆధ్వర్యంలో అర్టికల్చర్ వెలుగు ఏటీఎం సుబ్బలక్ష్మి సారథ్యంలో నిర్వహించారు. ఈ కన్వర్జేన్స్ ను ప్రతి వివోలోని గ్రామస్థాయిలో జరుగుతున్న పకృతి వ్యవసాయానికి అందరూ కూడా ప్రోత్సహించాలని, మీ గ్రామాలలో ఉన్న మహిళా రైతులకు తెలియజేసి ప్రతి సంఘం మీటింగ్ లో ప్రకృతి వ్యవసాయం గురించి అజెండా లో చర్చించి గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి ప్రకృతి వ్యవసాయ సిబ్బందినీ వారు చేస్తున్న పకృతి వ్యవసాయ విధానాలను తరచూ మీటింగ్లలో చర్చించుకోవాలని తెలియజేయడం జరిగింది. అగ్రికల్చర్ సంబంధించి మండల వ్యవసాయ అధికారి శేఖర్ మాట్లాడుతూ మండల కన్వెన్షన్స్ మీటింగ్ యొక్క ముఖ్య ఉద్దేశాలను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతి మహిళా కూడా వారి ఇంటి ఆవరణలో పెరటి తోటలు వేసుకోవడం వలన ఆరోగ్యకరమైన ఆహారం తినవచ్చునని వివరించారు. పకృతి వ్యవసాయ సిబ్బంది పనితీరును కూడా మీరు గమనిస్తూ వారికి సహకరించాలని, మీ పంట పొలాలలో ప్రకృతి వ్యవసాయం చేయడం వలన భూమి సారవంతం అవుతుందని, ఎక్కువ ఖర్చు లేకుండా తక్కువ ఖర్చుతో ఈ వ్యవసాయం చేసుకోవచ్చని తెలియజేశారు. ఎక్కువ ఆదాయం రావాలంటే ఖర్చు తగ్గాలనీ ,ఖర్చు తగ్గాలంటే ఒకటే మార్గం పకృతి వ్యవసాయం చేయడం వలన ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందని తెలియజేయడం జరిగింది. జిల్లా నుండి డి పవన్ పి ఈ అటెండ్ కావడం జరిగింది సార్ మాట్లాడుతూ పుల్లంపేట మండలంలో వ్యవసాయం చేస్తున్న రైతులలో కొంతమంది మాత్రమే ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు కానీ అందరూ కూడా ప్రకృతి వ్యవసాయానికి మారడానికి మీ గ్రామ స్థాయిలో ఉన్న వివోఏలు, వివోఓబిలో సహకారంతో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆ గ్రామాన్ని మార్చడానికి మహిళా సంఘాల్లోని సభ్యులు కూడా వ్యవసాయం చేయాలని చెప్పడం జరుగుతుంది. రైతు వెంకట నర్సారెడ్డి మాట్లాడుతూ వారు గత 2018 సంవత్సరం నుండి వారి పొలంలో పకృతి వ్యవసాయంలోనే సాగు చేస్తున్నారని వారి పొలంలో ఎటువంటి తెగుళ్లు పురుగులు రాలేదని తెలియజేయడం జరిగింది. ఘన ద్రవ జీవామృతం వాడడం వలన భూమి సారవంతం అవుతుందని తెలియజేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జిపి మస్తాన్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో జరిగే గ్రామ సభలకు గ్రామస్థాయి సిబ్బందికి కేఏపీ సర్వేలో మీరంతా సహకరించాలని కోరడంజరిగింది.ప్రతి సంఘంలోని సభ్యురాలు వారింటి ఆవరణంలో పెరటి తోటలో వేసుకోవాలని వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి వివరించడం జరిగింది. వెంకటసుబ్బయ్య సిసి మాట్లాడుతూ ప్రతి సంఘ సభ్యురాలు కూడా పకృతి వ్యవసాయం వైపు మారాలని వివరించడం అయినది. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది పకృతి వ్యవసాయ సిబ్బంది ఏ లోకేశ్వర్ రెడ్డి, బి ప్రభాకర్, ఈ సునీత దేవి, పి సుకుమార్ వెలుగు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# చిట్వేలి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం మూత




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ఆదర్శంగా నిలవాల్సిన అధికారులు ప్రభుత్వ నిబంధనలు సక్రమంగా పాటించకపోవడం ఇంతవరకు సమంజసమని ప్రజలు తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు ఆఫీస్ రూమ్ లో ఉన్న అధికారులు బయటికి వెళ్తే కార్యాలయాలు ముయ్యాలి అని ఉన్నతాధికారులు ఆదేశాలు ఏమైనా ఇచ్చి ఉంటారా ఐ సి డి ఎస్ కార్యాలయం పరిస్థితి చూస్తే అలాగే అర్థమవుతుంది శుక్రవారం 12 గంటలకు కూడా కార్యాలయము మూసి ఉండడం జరిగింది.గిరిజన ప్రాంతాలలోని చిన్నపిల్లలు పాఠశాలలకు వెళ్లడం లేదని విమర్శలు వస్తున్నాయి విద్యార్థులు ఉన్నచోట సిబ్బంది ఉండరు విద్యార్థులు లేని చోట సిబ్బంది ఉంటారు ఇది ఐసిడిఎస్ చిట్వేలి విచిత్ర పరిస్థితి అంగన్వాడి అంటే అమ్మ ఒడి తరువాత మరో అమ్మఒడి రూపంలో అక్కడ అంగన్వాడి వర్కర్లు పనిచేస్తూ ఉంటారు చిన్నపిల్లలను అంగన్వాడి స్కూల్లో వదిలి ఎంతో జాగ్రత్తగా చూసుకుంటారు అని అక్కడ పిల్లలను వదులుతారు అలాంటి అంగన్వాడీ స్కూల్లో పరిస్థితి పిల్లలకు మరో అమ్మా ఒడి లాగా ఉండాలి ప్రజలకు సేవలు అందుబాటులో ఉండే విధంగా ఉండాలి కానీప్రజలకు దూరంగా ఉండకూడదు ఐసిడిఎస్ ప్రాజెక్టు చిట్వేల్ కార్యాలయం మూత పై సంబంధిత అధికారిని వివరణ అడగగా కిషోర్ బాలల వికాస కార్యక్రమంపై తమ వెళ్ళామని రాయచోటిలో ఆఫీస్ పనిమీద సిబ్బంది వెళ్లడం వల్ల కార్యాలయం మూయవలసి వచ్చిందని తెలియజేయడం జరిగింది

# ఆపరేషన్ సింధూర్ భారత సైనిక శక్తికి నిదర్శనం

– భారతీయులంతా సైనికుల వెన్నంటి ఉన్నారు – వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ స్పష్టం



**రామసముద్రం,మేజర్‌న్యూస్ :** సరిహద్దులో దేశ ప్రజల రక్షణ కోసం పోరాటం చేస్తున్న రక్షణ సిబ్బంది,త్రివిధ దళాల జవాన్లకు సలాం చేస్తున్నామని మదనపల్లె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.శుక్రవారం రామసముద్రం మండలం,ముగవాడి పంచాయతీ,గొల్లపల్లి మదీనా మసీదులో నిస్సార్ అహమ్మద్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.స్థానిక ముస్లింల ఆహ్వానం మేరకు మసీదులో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లింలు, స్థానిక వైసిపి నాయకులతో కలిసి జాతీయ జెండాలు చేతపట్టి భారత సైనికులకు మద్దతుగా నినాదాలు చేశారు.పాకిస్తాన్ ముర్దాబాద్,భారత్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించే విధంగా దేశ రక్షణ సిబ్బంది కంచుకోటగా నిలచి ప్రజలను కాపాడటం ఎంతో గర్వంగా వుందని అన్నారు.దేశరక్షణ కోసం పని చేస్తు పౌరులను కాపాడుతున్న ప్రతి ఒక్కరికి సలాం తెలిపారు.దేశ రక్షణే ప్రథమ కర్తవ్యంగా పని చేస్తున్న రక్షణ సిబ్బందికి దేశ ప్రజలంతా సంఘీబావం తెలపాలని కోరారు.భారత ప్రభుత్వానికి ప్రతిఒక్కరూ అండగా నిలబడే సమయం ఇదేనని మేమంతా మీ వెంట ఉన్నామని ప్రకటించారు.ఉగ్రవాదంపైన భారత సైన్యం చేస్తున్న దాడులలో విజయం మనదేనన్నారు.సైన్యానికి తగినంత బలం ఆత్మస్థైర్యం అల్లాహ్ ఆశీస్సులు వుండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడం జరిగిందని వివరించారు.ఉగ్రవాదం అంతం కావాలని,వారికి మద్దతు ఇచ్చేవారు ఎవరైనా ఓటమి ఎదుర్కోక తప్పదన్నారు.దేశ ప్రజలంతా సైన్యానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.భారత దేశ పౌరులకు నష్టం కలుగకుండా రక్షణగా ఉన్న త్రివిధ దళాలకు ఎలాంటి నష్టం వాటిల్లికుండా ఉగ్రపోరులో విజయం సాధించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని వెల్లడించారు.

# అక్కడ ఆదిమరిస్తే అంతే భయాందోళనలో ప్రజలు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం విద్యుత్ శాఖ వారి పని తీరుపైమండలవ్యాప్తంగా సర్వత్రా విమర్శలు వస్తున్నాయి మండల అధికారి పనితీరు బాగానే ఉన్నప్పటికీ గ్రామస్థాయిలో పనిచేసే ఉద్యోగులు నిర్లక్ష్యం ఆ శాఖకు చెడ్డపేరు వస్తుంది అంబేద్కర్ సర్కిల్ మొదలుకొని ఆంజనేయ స్వామి గుడి వరకు అనేక విద్యుత్ స్తంభాలకు తీగలు అల్లుకుపోయి కరెంటు తీగలను తగులుతూ ఉన్నప్పటికీ అక్కడ పనిచేస్తున్న లైన్మెన్లు గ్రామస్థాయిలో హెల్పర్లు వారి బాధ్యతల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు ఇక్కడ జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే అందుకు బాధ్యత వారు తీసుకుంటారా ఏదో ఏమైనాప్పటికీ మండల స్థాయి అధికారి వెంటనే స్పందించి కరెంటు స్తంభాలకు అల్లుకపోయిన తీగలను తొలగించి చర్యలు చేపడతారని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

# వేసవి కాలంలో వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

## మెడికల్ ఆఫీసర్ తేజస్వి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** వేసవి వడగల్పుల ప్రభావంతో ప్రజలు వడదెబ్బ వారిని పడకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని తంబళ్లపల్లె సిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి సూచించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు వేసవిలో ఎండలో ఎక్కువ తిరగరాదని, ఓఆర్ఎస్ రీ హైడ్రేషన్ ద్రావణం ఎక్కువగా తీసుకోవాలని, గ్లూకోస్ నీటితోపాటు కొబ్బరి నీళ్లు, చల్లటి నీళ్లు తీసుకోవాలన్నారు. ఆహారంగా ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకొని అధిక వేడి వాతావరణానికి తేలికపాటి దుస్తులు ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వ్యక్తికి పరిస్థితి విషమిస్తే దగ్గర్లోని ఆరోగ్య కేంద్రానికి తరలించి ఉపశమన చర్యలు చేపట్టాలని సూచించారు. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో వడదెబ్బ రోగులకు ప్రత్యేకంగా ఓఆర్ఎస్ కార్నర్ వాటర్ ఏర్పాట్లు తోపాటు ప్రత్యేక చికిత్సలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



# పట్టణంలో దెబ్బతిన్న రోడ్లకి మరమ్మత్తులు చేపట్టాలి





– ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలి – బహుజన యువసేన వ్యవస్థాపకులు పునీత్ డిమాండ్

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలో పలుచోట్ల గుంతలు,గతుకులతో పాడై ప్రమాదకరంగా మారిన రోడ్లనువెంటనేమరమ్మత్తులుచేయించి,ప్రజలను ప్రమాదాల నుండి కాపాడాలని శుక్రవారం బహుజన యువసేన బివైఎస్ ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఏవోకి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ మదనపల్లిలో ఆర్టీసీ బస్టాండ్ అతి సమీపంలో ఉన్న కోమటివాని చెరువు కట్టమీద నిర్మించిన రోడ్డుమీద ఎక్కువ శాతం విద్యార్థులు,చిన్నపిల్లలు,వృద్ధులు ప్రయాణిస్తూ నడుస్తూ ఉంటారని,అలాంటి రోడ్డు అంతా గుంతలు, గతుకులతో పాడైపోయిందన్నారు.అలాగే రోడ్డుకు ఇరువైపులా నిర్మించిన సేఫ్టీ ఇనుప రాడ్లు పాడై పోయి చెరువులోకి పడిపోయాయని,దీనివల్ల ప్రమాదవ శాత్తు అదుపు తప్పితే ఒకపక్క అయితే చెరువులోకి, మరోవైపు కట్టకింద మెయిన్ రోడ్డులోకి పడి ఏకంగా ప్రాణాలు పోయే పరిస్థితి ఉందన్నారు.గుంతలు ఎక్కువ అవ్వడంతో గుంతల నుండి తప్పించడానికి పోయి వాహనదారులు నడుచుకొని వచ్చే వారి మీదకు వెళ్ళిపోతూప్రమాదాలు జరుగుతున్నాయని,కావున వెంటనే అధికారులు స్పందించి రోడ్డును మరమ్మత్తులు చేయించి, రోడ్డుకు ఇరువైపులా సేఫ్టీ ఇనుపరాడ్డులను నిర్మించాలని ఆయన కోరారు. అలాగేఎక్కువవిద్యాసంస్థలు,దేవస్థా నాలు ఉన్న మదనపల్లి నిమ్మనపల్లి రోడ్డు తీవ్రగుంతలు, గతుకులతో పాడైపోయి ప్రమాదకరంగా మారిందని,గత మూడు సంవత్సరాలుగా ఆ రోడ్డు అలాగే ఉన్న ఎవరు స్పందించి చర్యలు తీసుకోలేదని,ఎక్కువ శాతం విద్యా సంస్థలకు దేవాలయాలకు, ప్రజలు ఆ రోడ్లో ప్రయాణిస్తుం టారని ఇంత తీవ్రంగా పాడైపోయిన రోడ్ల వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని,తరచు నిమ్మనపల్లి మదనపల్లి రోడ్డులో ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతు ంటాయని,అలాంటి ప్రమాదాలు జరిగే రోడ్డు ఇలా గుంతలు గతుకులతో పాడైపోవడం వల్ల ఇంకా ప్రమా దాలు ఎక్కువ జరిగే అవకాశాలు ఉన్నాయని,ప్రమా దాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఎక్కువ ఉందన్నారు.కూటమి నేతలు,అధికారంలో లేనప్పుడు ప్రజలు రోడ్లు సరిగా లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని నిరసనకార్యక్రమాలు, ధర్నాలుచేశారని అదిచాలా సంతోష కరమైన విషయమని అయితే మరి ఇప్పుడు కూటమి నేతలకు అధికారం వచ్చేసరికి అప్పుడు ప్రజల మీద ఉన్న మమకారం ఇప్పుడు ఎందుకు లేదని పునీత్ ప్రశ్నించారు. ఇప్పుడు కూటమి నేతల చేతిలోనే అధికారంఉందికాబట్టిప్రజలకుమేలుచేసేవిధంగా పాడైపోయిన రోడ్లు అన్నింటిని మరమ్మత్తులుచేయించి కొత్త రోడ్లు నిర్మించాలని, ఇలాంటి పాడైపోయిన రోడ్ల వల్ల ప్రజలు ప్రాణాలు పోయే పరిస్థితి ఉన్నందున,వెంటనే అధికారులు స్పందించి రోడ్లను రిపేర్లు చేయించి,కొత్త రోడ్లను నిర్మించి ప్రమాదాలు జరగకుండా ప్రజలు ప్రాణాలను కాపాడాలని ఆయనవిజ్ఞప్తిచేశారు.కార్యక్రమంలోబీవైఎస్నాయ కులు హరికృష్ణ,శ్రీనివాసులు,శశికుమార్,బాలకృష్ణ,వినయ్, తారక్,ఉదయ్,గౌతమ్,త్రిలోక్,జగదీష్,సతీష్ పాల్గొన్నారు.

# శ్రీవారికి వైభోగం.. అన్నమయ్యకు అన్యాయం



**తాళ్లపాకపై టిటిడి చిన్నచూపు – వాగ్గేయ కారుని జన్మస్థలిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని బిజెపి వినతి**



**రాజంపేట,మేజర్ న్యూస్ :** రాజంపేటకు శుక్రవారం అన్నమయ్య ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ మేడసాని మోహన్ పర్యటనకు వచ్చిన సందర్భంగా అన్నమయ్య 108 అడుగుల విగ్రహం ధిం పార్క్ పరిశీలించిన సందర్భంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మరియు ఉద్దండం సుబ్రహ్మణ్యం, జికే నాగరాజుతో కలిసి వారికి శాలువాతో సత్కరించి వారికి సమస్యలతో కూడిన విజ్ఞాపన పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు తాళ్లపాక లోని ధ్యాన మందిరం పరిశీలనకు వచ్చినప్పుడు స్థానిక గ్రామస్తులు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు ,అదృష్ట దేవుడు, ఉద్దండం సుబ్రహ్మణ్యం, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, జువాజీ మోహన్ మరియు ఇతర గ్రామస్తులు అందరూ కలిసి గ్రామం తరపున ఒక విజ్ఞాపన పత్రాన్ని వారికి అందజేయడం జరిగింది వారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు ఇచ్చిన అన్ని సమస్యల పైన త్వరలో ఈవో దృష్టికి, చైర్మన్ దృష్టి కి మరియు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తిరిగి గతంలో ఏ విధంగా అయితే జయంతి వర్ధంతిలు చేసుకున్నామో అలాగా నిర్వహించడానికి తన వంతు ప్రయత్నం చేస్తానని మేడసాని మోహన్ అన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు రాష్ట్ర కార్యదర్శి నాగోత రమేష్ నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు వై సురేష్ రాజు మాట్లాడుతూఅన్నమయ్య తిరుమలలో ఏర్పాటుచేసిన హుండీలోంచి ఒక శాతం ఆయన జన్మస్థలి తాళ్లపాక గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి. 599, 600 జయంతి ఉత్సవాలను పెద్ద ఎత్తున నిర్వహించి తర్వాత గాలికి వదిలేశారు. కనీసం 600 జయంతి ఉత్సవాలు కు కేటాయించిన బడ్జెట్లో అన్నమయ్య జయంతి వర్ధంతి మహోత్సవాలకు 50 శాతం బడ్జెట్ను కేటాయిస్తే ఉత్సవాలను ఘనంగా నిర్వహించవచ్చు. అలాకాకుండా అతి తక్కువ బడ్జెట్ కేటాయించి పేలవంగా జయంతి వర్ధంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. అన్నమాచార్యుని పేరిట తిరుమలలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అధికారులు ఏసీ గదుల్లో కూర్చుని లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారే కానీ ఆయన పేరుతో ఉన్న ప్రాజెక్టులోని కళాకారులకు న్యాయం జరగడం లేదు. రాజంపేటకు కు అన్నమయ్య మండలం గా నామకరణం చేస్తామని ఇచ్చిన హామీ నెరవేరలేదు. ధ్యాన మందిరం ఎదుట మ్యూజియం ఏర్పాటు కలగానే మిగిలింది. తాళ్లపాకలో సంగీత కళాశాల ఏర్పాటు చేస్తామని టిటిడి అధికారులతో పాటు ప్రముఖ గాయని శోభారాజు అన్న నెరవేరలేదు. తాళ్లపాక ఎం జి పురం బోయినపల్లె పంచాయతీలను మెగా టౌన్షిప్ గా చేస్తామని 600 జయంతి ఉత్సవాలు అప్పుడు అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన నేటికీ పట్టించుకునే వారే లేరు. తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక గ్రామం వరకు ఉండు వరుసల రహదారితో పాటు ఉద్యానవనం ఏర్పాటు చేసి మొక్కలు పెంచుతామని చెప్పారు ఆ హామీ కలగానే ఉంది. అదేవిధంగా ముఖద్వారం నుంచి తాళ్లపాక వరకు వివిధ రకాల కవుల విగ్రహాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఆ హామీ కలగానే మారింది.అన్నమయ్య తాళ్లపాకలో నివసించిన ఇంటి అడుగున కొత్తగా తాటి ఆకులతో ఇల్లు నిర్మాణం అందులో అన్నమయ్య రాసిన పద కవితలు తాళపత్ర గ్రంధాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు అది కలగానే మారింది. తాళ్లపాక మొదటి చెరువులో అన్నమయ్య పద కవితలు రాస్తున్నట్లుగా ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసి చెరువును అందంగా తీర్చి దిద్దుతామని టీటీడీ అధికారులు హామీ ఇచ్చారు ఆ హామీ కలగానే మారింది.తాళ్లపాక పాఠశాలను టిటిడి దత్తత తీసుకున్నప్పటికీ పాఠశాలకు అదనపు గదులు నిర్మాణం చే పట్టలేదు. గతంలో పాఠశాలకు సంగీత ఉపాధ్యాయులుగా ఆనంద బట్టర్ ఉన్నారు. తర్వాత సంగీత ఉపాధ్యాయుని నియమించలేదు .పాఠశాలకు సంగీత ఉపాధ్యాయులను నియమించి తాళ్లపాక నుంచి పలువురు అన్నమయ్య లను తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తాళ్లపాకలో ప్రతి శనివారం లడ్డూలను విక్రయించేవారు తర్వాత ఆ కేంద్రాన్ని మూసివేశారు. మళ్లీ ఆ కేంద్రాన్ని పునరుద్ధరించాలి. సుదర్శన్ కౌంటర్ కేంద్రాన్ని కూడా మూసివేశారు దానిని తిరిగి పునరుద్ధరి ంచాలి. థీమ్ పార్క్ కు సెక్యూరిటీని నియామకం సౌకర్యాల కల్పన చేపట్టలేదు.అన్నమాచార్యులు ఆరాధ్య దైవమైన సిద్దేశ్వర చెన్నకేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు అన్నమయ్య వర్ధంతి జయంతి ఉత్సవాల సమయంలో ఇక్కడికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలను నిర్మించలేదు.తాళ్లపాక లోని సిద్దేశ్వర చెన్నకేశవ సుదర్శన్ చక్ర అన్నమాచార్య ధ్యాన మందిర కళ్యాణ మండపం ప్రాంగణాల్లో పారిశుద్ధ్యం లోపించి మరింత అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ప్రతిరోజు ఆలయాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు పారిశుద్ధ్య కార్మికులను నియమించి ఆలయాలను పరిశుభ్రంగా ఉంచి భక్తులకు కనీస సౌకర్యాలు అయిన తాగునీరు మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలి.తాళ్లపాకలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి. ప్రస్తుతం అన్నమాచార్య ధ్యాన మందిరం శిథిలావస్థకు చేరుకుంది సింహాచలం అప్పన్న ఆలయంలో మాదిరిగా ప్రమాదం జరగకముందే ఆ ధ్యాన మందిరాన్ని తొలగించి నూతనంగా ధ్యాన మందిరాన్ని నిర్మించాలి.ప్రతిరోజు తాళ్లపాక ధ్యాన మందిరం, అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సంగీత సభలు హరికథలు నిర్వహిస్తున్నారు. అయితే ఆ సంగీత సభలో హరికథలు నిర్వహించే కళాకారులకు కనీసం మైకు సౌకర్యం కూడా కల్పించకపోవడం అత్యంత దారుణం. చెన్నకేశవ సిద్దేశ్వర స్వామి సుదర్శన్ చక్ర స్వామి ఆలయాలకు ప్రతిరోజు తెల్లవారుజామున పూలు రావాల్సి ఉండగా కాంట్రాక్టర్ వారికి బుద్ధి పుట్టినప్పుడు వాడిపోయిన పూలను



పంపిస్తున్నారు దీనిపై చర్యలు తీసుకోవాలి.అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద కు విచ్చేసి కళాకారులకు పర్యాటకు మరుగుదొడ్లు సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద నిర్మించి సంవత్సరం కావస్తున్న ప్రారంభానికి నోచుకోలేదు. వెంటనే ఆలయాన్ని ప్రారంభించాలి. అదేవిధంగా అన్నమయ్య థీమ్ పార్కు ప్రధాన గేటు పక్కన ముస్లింలకు చెందిన ప్రైవేటు కాంప్లెక్స్ ఉంది. ఆ కాంప్లెక్స్ యజమాని అప్పటిలో నష్టపరిహారం తీసుకోకుండా తమకు అంతే స్థలాన్ని ప్రధాన రహదారిలో కేటాయించాలని కోర్టుకు వెళ్లి ఉన్నారు. ఈ సమస్యను పరిష్కరించి థీమ్ పార్కు అడ్డంగా ఉన్నటువంటి ముస్లింల కాంప్లెక్స్ రూములను తొలగించి మేడ పెట్రోల్ బంక్ వరకు ప్రహరీ గోడను నిర్మిస్తే అన్నమయ్య థీమ్ పార్కు అందరినీ ఆకట్టుకునేలా అందంగా దర్శనమిస్తుంది. తాళ్లపాకలో విరిగిపోయిన రథం కు మరమ్మత్తులు చేపట్టకపోవడంతో రథం మూలకు చేరింది. వెంటనే ఈ రథానికి మరమ్మత్తులు చేపట్టాలి.అన్నమయ్య జయంతి వర్ధంతి ఉత్సవాలతో పాటు సిద్దేశ్వర చెన్నకేశవ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించే సమయంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన తర్వాత ఆహ్వాన పత్రికలను తాళ్లపాకకు తీసుకువచ్చి ఒక గదిలో మూలన పడవేస్తున్నారు. దీంతో ఉత్సవాలు పై ప్రచారం లేక పేలవంగా జరుగుతున్నాయి. అలా కాకుండా 15 రోజులు ముందుగా ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ముద్రించి వాటి ద్వారా స్థానిక అధికారులను ప్రజాప్రతినిధులను ఆహ్వానించి ఉత్సవాలలో వారితోపాటు ప్రజలను డ్వాక్రా మహిళలను ఉత్సవాల్లో భాగస్వాములు అయ్యేలా ఆర్డీవో ,డిఎస్పి, తహసిల్దార్, ఎంపీడీవో, సీఐ, ఎస్ఐ స్థాయి అధికారులతో పాటు అన్ని శాఖల అధికారులకు ప్రభుత్వం నుంచి అధికారకంగా ఆదేశాలు ఉండేలా టీటీడీ వారు ప్రత్యేక జీవోను జారీ చేస్తే ఉత్సవాలు ప్రతి ఏటా విజయవంతం అవుతాయి ఈ దిశగా టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు అధికారులు చర్యలు చేపట్టాలి.

## అమర వీరుడికి మరణం లేదు : టిడిపి బొబ్బిలి రాయుడు



**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** అమరవీరుడికి మరణం లేదని దేశ రక్షణలో ప్రాణాలు కోల్పోయిన మురళి నాయక్ భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కళ్ళి తండా గ్రామకు చెందిన మురళీనాయక్ వీరమరణంపై ఒంటిమిట్ట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన మురళీనాయక్ త్యాగాన్ని మరువలేం అన్నారు మురళీ నాయక్ కుటంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.శోకతప్తులైన వారి కుటుంబీకులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేశభద్రతలో తన ప్రాణాలను ఫణంగా పెట్టి వీరమరణం పొందిన వీర జవాన్ మురళీనాయక్ ను మరువలేరన్నారు.

## ఘనంగా మరెమ్మ అమ్మవారి తిరుణాల..

**ములకలచెరువు, మేజర్న్యూస్:** ములకలచెరువు మండలం వర్తికోట గ్రామంలో వెలసియుండు శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి తిరుణాల శుక్రవారం ఉదయం నుండి గోపూజ, స్వస్తివాచనం, ఆలయశుద్ధి, గణపతి పూజ, నాంది. రక్షాబంధనము, కలశస్థాపన, పంచామృత అభిషేకము, హెూమము, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగములు, భజన కార్యక్రమము.సాయంత్రం:పారాయణము,శ్రీఅమ్మవారి అష్టోత్రపారాయణం కుంక మార్చన, మహామంగళహారతి, తీర్థ ప్రసాదవినియోగములు.భక్తాదులందరూవిచ్చేసిశ్రీ అమ్మవారిని దర్శించి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు అరికట్టాలి

**పెద్దతిప్పసముద్రం, మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలం తుమ్మరకుంట పంచాయతీ బండమీదపల్లిలో శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల పరిధిలో కిశోరబాలికలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైసర్ నాగరత్న మాట్లాడుతూ 11నుండి18 వయసు ఉన్న బాలికలకు బాల్య వివాహాల వాళ్ళ కలిగే ప్రతికూల పరిణామాలు పిన్న వయసులో గర్భ ధారణా పునరుత్పత్తి ఆరోగ్యసమస్యలుగురించి వివరించారు. మాతా శిశు మరణా లు సంభవించే విధానం అడ్డుకట్ట వేయడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది అంగన్వాడీ కార్యకర్తలు కిశోర బాలికలు పాల్గొన్నారు.




## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, కలకడ, వాయల్పాడు, వీరబల్లి, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, రాజంపేట క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664

# నేడు శ్రీ శని మహాభగవానునికి విశేష పూజలు

– ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు వెల్లడి



**వాల్మీకిపురం,మేజర్‌న్యూస్ :** శని త్రయోదశిని పురస్కరించుకొని స్థానిక శ్రీ కార్యసిద్ధి అభయాంజనేయ స్వామి దేవాలయము, పడమర పొలిమేర ధర్మఫథము నందు ఉదయం 7:00 గంటల నుండి శ్రీ శని మహాభగవానునికి ఏకవార రుద్రాభిషేకం,హరిద్ర కుంకుమ,చందన,విభూతి చూర్ణాభిషేకం, మహా తైలాభిషేకం వంటి విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహింపబడునని ఆలయ ప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు తెలిపారుఇందులో భాగంగా ఏలినాటి శని,వక్ర శని,కంటక శని,జన్మ,అష్టమ అర్ధాష్టమశని, తదితర శనిదోషములు ఉన్న వారి కోసం శనిమహాకాళ మృత్యుంజయ హెూమం నిర్వహించబడునని,ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు శ్రీ షిరిడి సాయి సాలిగ్రామ తిరునారాయణా ధార్మిక సేవ ట్రస్ట్ వారిని కలవాలని,మరిన్ని వివరాలకు 6301565571,9985411591,9985733810 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# బస్సును ఢీకొన్న బైకు : వ్యక్తి మృతి



**రాజంపేట క్రైమ్ మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా నందలూరు మండలం చెయ్యేరు వంతెనపై శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కడప డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు స్కూటర్ ఢీ కొన్నాయి.స్కూటర్ పై ఉన్న రాజంపేట మండలం కొత్త బోయినపల్లికి చెందిన ప్రభుదాస్ (23) అనే యువకుడు దుర్మరణం పాలయ్యారు. ఈ రోడ్డు ప్రమాదంమూలంగా వంతెన కిరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయినాయి. నందలూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ని క్లియర్ చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.